ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

అన్నపురెడ్డిపల్లి : ఓటు సరళిని పరిశీలిస్తున్న ఆర్డీవో మధు

టేకులపల్లి : బీఆర్ఎస్ అవగాహన కేంద్రం వద్ద మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, లక్కినేని సురేందర్‌రావు

ఓటు హక్కు వినియోగించుకున్న ఆయిల్‌ఫెడ్ ఫ్యాక్టరీ మేనేజర్ ఆకుల బాలకృష్ణ దంపతులు, ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కు భర్త రామకృష్ణతో పాటు వస్తున్న గర్భిణి

ఇల్లెందు రూరల్ : ఓటు వేస్తున్న పట్టభద్రులు, ఓటు వినియోగించుకున్న టీచర్

ములకలపల్లిలో బీఆర్ఎస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

చండ్రుగొండ : ఎమ్మెల్సీ ఓట్ల పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌కుమార్ సింగ్

చర్ల: ఓటు వేసి వస్తున్న పట్టభద్రుల జంట

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే జారే

సారపాక: తొలిసారిగా ఓటుహక్కు వినియోగించుకున్న యువతులు

అశ్వారావుపేట, మే 27 : అశ్వారావుపేటలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో 76.28 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం ఓట్లు 1,263 ఉండగా 963 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. పోలింగ్ నేపథ్యంలో శాంతి భద్రతలపై ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలిస్తూ ఎస్సై శ్రీరాముల శ్రీను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. తహసీల్దార్ పి.కృష్ణ ప్రసాద్ పోలింగ్ సరళిని పరిశీలించారు.

అన్నపురెడ్డిపల్లిలో...

అన్నపురెడ్డిపల్లి, మే 27 : మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతగా ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం 8 గంటల నుంచి బారులు తీరారు. పోలింగ్ సరళిని ట్రైనీ ఐపీఎస్ అధికారి విక్రాంత్ కుమార్‌సింగ్, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ పరిశీలించారు. పోలింగ్ శాతం 70.10గా నమోదైంది.

టేకులపల్లిలో...

టేకులపల్లి, మే 27 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఈ కేంద్రాలను తహసీల్దార్, సీఐ, ఎస్ఐలు పరిశీలించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కేంద్రాలను పరిశీలించారు. పీఎస్ నెం.252లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటుహక్కు కోసం బారులు తీరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో 71శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ట్రైనీ ఎస్సీ విక్రమ్‌కుమార్ సింగ్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎంపీడీవో అశోక్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎస్సై మాచినేని రవి బందోబస్తును పర్యవేక్షించారు.

ములకలపల్లిలో..

ములకలపల్లి , మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో 66.70శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వైపు మొగ్గు చూపారని తాటికి స్థానిక నాయకులు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సున్నం నాగమణి, మట్ల నాగమణి, బైటి రాజేశ్, వాడే నాగరాజు, సున్నం సుశీల, శనగపాటి సీతరాములు, పుష్పాల హనుమంతరావు, సున్నం బాబురావు, పుష్పాల సాయి, యేసుపాక వెంకటేశ్వర్లు, పుష్పాల సాయి ఉన్నారు.

ఇల్లెందులో...

ఇల్లెందు రూరల్, మే 27 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఇల్లెందు గోవింద్‌సెంటర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల, జేకే కాలనీలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటు వేయడానికి కేంద్రానికి వచ్చిన పట్టభద్రులు ఈవీఎం మిషన్ల దగ్గర చీకటిగా ఉండడంతో కొంత తడబాటుకు గురయ్యామని యువత విలేకర్లకు వివరించారు. చంటి పిల్లలతో యువతులు కేంద్రానికి ఓటు వేసేందుకు బారులు తీరారు. సాయంత్రం 4 గంటల వరకు 70.53శాతం ఓటు నమోదు అయిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

దమ్మపేట మండలంలో..

దమ్మపేట, మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మండలంలో 71.68 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 264, 265 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 264లో 1,021ఓట్లల్లో 734 ఓట్లు పోలయ్యాయి. 265లో 631 ఓట్లల్లో 447 ఓట్లు పోలయ్యాయి. దమ్మపేటలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ దమ్మపేట మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్ తన భార్య పూజితతో కలసి ఓటు హక్కును వినయోగించుకున్నారు.

మణుగూరు టౌన్: ఓటింగ్ సరళిపై నాయకులతో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

పాల్వంచలో పోలింగ్ కేంద్రంలో సెక్టోరియల్ అధికారి విజయభాస్కర్‌రెడ్డి

పాల్వంచలో ఓటు వేస్తున్న కేటీపీఎస్ సీఈ ప్రభాకర్‌రావు

ఆళ్లపల్లి: పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ కుటంబ సభ్యులు

పాల్వంచ : బొల్లోరుగూడెం పోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

పాల్వంచ : గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బారులుదీరిన గ్రాడ్యుయేట్లు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, DEVARAGATLA SRINIVASA RAO CHANGED MY NAME AS DEVARAGATLA SRINIVAS, S/o. DEVARAGATLA CHINNA VERAIAH, R/o. 2-31, BC COLONY, REGALLA, KOTHAGUDEM, B.K.DIST. 507101. NT KMM

WANTED

★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

రావెళ్ళ శ్రీదివ్య, D/o. రావెళ్ళ మాధవరావు, నివాసం : ఇ.నెం. 15-8-846/1, శ్రీనగర్ కాలనీ, రోటరీనగర్, శ్రీ వెంకటేశ్వర నిలయం, ఖానాపురం హవేలి, ఖమ్మం జిల్లా అను నేను పాత బస్టాండ్ నుండి స్టేషన్ రోడ్డుకు వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ (డాక్యుమెంట్ నెం. 23002/2006) పోయినది. దొరికినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
Cell: 9666980061

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచింపడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం : మాజీ ఎమ్మెల్యే తాటి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

చండ్రుగొండ, మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి వైపే మొగ్గు చూపారని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి చీటరని, ఆయనకు సొంత పార్టీ వారే ఓటు వేసే పరిస్థితిలేదన్నారు. ప్రజల గొంతుక అయిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు, పట్టభద్రులు ఆదరిస్తారన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కొణకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, నరుకుళ్ల సత్యనారాయణ, నల్లమోతు వెంకటనారాయణ, భూపతి రమేశ్, మేడా మొహన్‌రావు, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వరరావు, పాండ్ల అంజన్‌రావు, సత్తి నాగేశ్వరరావు, చాపలమడుగు రామరాజు, మద్ది రాల చిన్నపిచ్చయ్య, గుగులోత్ ప్రవీణ్‌కుమార్, గుగులోత్ రమేశ్, కళ్లెం వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయం

అన్నపురెడ్డిపల్లి, మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళని నాయకులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టభద్రులు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి వైపే మొగ్గుచూపారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు, ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి, నాయకులు కొత్తురు వెంకటేశ్వరరావు, నరసింహా, రామకృష్ణ, రవి, అప్పారావు, రాంబాబు, రమేశ్, జమలయ్య, మాధవరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భారీ మెజార్టీ...

టేకులపల్లి, మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపు ఖాయం అని రాజ్య సభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సోమవారం స్థానిక పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సరళిని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, హరిసింగ్ నాయక్, లక్కినేని సురేందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయ క్, ఆమెడ రేణుక, భూక్యా లాలునాయక్, బానోత్ వీరు, సురేందర్ పాల్గొన్నారు.

పిల్లలకు చదువుతోపాటు క్రీడలూ అవసరం

జీఎం దీక్షితులు

క్రీడాకారులను అభినందిస్తున్న జీఎం పర్సనల్ దీక్షితులు

కొత్తగూడెం సింగరేణి, మే 27 : పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమే అని జీఎం సెక్యూరిటీ, జీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు అన్నారు. సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల్లోపు బాలబాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, క్రీడా విభాగాల్లో గత నెల 26 నుంచి మే 20వ తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణా శిబిరం నిర్వహించారు. సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి క్రీడా దుస్తులు అందించారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ ఎస్‌వీ రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ నుంచి పీతాంబరం, సీఎంవోఏఐ కార్పొరేట్ అధ్యక్షుడు విజయ భాస్కర్‌రెడ్డి, సీనియర్ పీవో, స్పోర్ట్స్ మేనేజర్ జీకే కిరణ్‌కుమార్, కార్పొరేట్ హానరరీ సెక్రటరీ టి. శ్రీనివాసరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎంసీ పాస్‌నెట్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఏవీ రమేశ్, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టణంలోని పలు హోటళ్లలో తనిఖీలు

భద్రాచలం, మే 27: రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పలు హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని శ్రీభద్ర గ్రాండ్ హోటల్, శ్రీగౌతమి స్పైస్ హోటల్, శ్రీరాఘవేంద్ర టిఫిన్ అండ్ మీల్స్ హోటళ్లపై జోనల్ అధికారిణి వీ జ్యోతిర్మయి, సెఫ్టీ బృందాలు తనిఖీలు చేశారు. శ్రీభద్ర హోటల్‌లో ఫ్రిజ్‌లో ఉంచిన 88 లీటర్ల ఐస్‌క్రీంకు ఫంగస్ చేరి దుర్వాసన రావడంతో హోటల్ యాజమానిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఐస్‌క్రీంను పారబోసి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా రంగు కలిపిన బిర్యాని పారబోసి రూ.10వేలు జరిమానా విధించి హోటల్‌ను మూసివేశారు. అదేవిధంగా గౌతమి హోటల్‌లో దుమ్ము ధూళి, ఈగలు, పురుగులతో అపరిశుభ్రంగా ఉండి వంటలు చేస్తుండడం, ఆహార పదార్థాలపై హానికరమైన రంగులు వినియోగిస్తుండడం, మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచడంతో వాటిని పారబోసి నోటీసులు జారీ చేసి రూ.25వేలు జరిమానా విధించారు. రెండోసారి తనిఖీలకు వచ్చినప్పుడు ఇలాగే ఉంటే హోటళ్లను శాశ్వతంగా సీజ్ చేస్తామని ఆమె హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గోశాలకు పశువుల తరలింపు

గోశాలకు తరలించిన పశువులు

పాల్వంచ, మే 27 : దుమ్ముగూడెం నుంచి కొత్తగూడేనికి నాలుగు పశువులతో వెళ్తున్న వ్యాన్‌ను భద్రాచలం పోలీసులు సోమవారం పట్టుకున్నారు. పాల్వంచ అన్నపూర్ణ గో సంరక్షణ సమితికి పశువులను అప్పగించినట్లు ప్రధాన కార్యదర్శి ఆంధ్ర రత్న ఆంజనేయశర్మ తెలిపారు. అదేవిధంగా చర్ల నుంచి ములుగు జిల్లాకు 27 పశువులతో వెళ్తున్న వ్యాన్‌ను వెంకటాపురం పోలీసులు పట్టుకొని పాల్వంచ అన్నపూర్ణ గోశాలకు తరలించారు.

పచ్చిరొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

అన్నపురెడ్డిపల్లి, మే 27 : ప్రభుత్వం సబ్సిడీలో అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో అనూష అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని గుంపెన సొసైటీ కార్యాలయంలో మంగళవారం సబ్సిడీపై జీలుగు విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాదార్ పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌లను తీసుకురావాలని తెలిపారు.

రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

వినతి పత్రం అందిస్తున్న నాయకులు

టేకులపల్లి, మే 27 : రైతులకు వెంటనే రెండు లక్షల రుణ మాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యదళ్లపల్లి సత్యం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట టేకులపల్లి మండల కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు సత్యం పాల్గొని మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ముత్తయ్యకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు జె.సీతారామయ్య, ఎల్ విశ్వనాథం, ఎం.డి రాసుద్దీన్, కిరియా, జార్జి, రామ, లక్ష్మణ్, ఈర్య, జాంబు, శంకర్, జారు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధం

అశ్వారావుపేట రూరల్, మే 27 : విద్యుదాఘాతంతో పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కన్నాయిగూడెం పంచాయతీలోని గోపన్నగూడెం గ్రామంలోని కబ్బాడి గంగరాజు గృహంలో విద్యుదాఘాతంతో మంటలు వ్యాప్తి చెంది పూర్తిగా కాలిపోయింది. గమనించిన గ్రామస్తులు మంటలు అదుపుచేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సుమారు రూ.1,50,000లు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్‌లు కంగాల కల్లయ్య, గొంది లక్ష్మణరావు కోరారు.

వేద పండితుడు శర్మను సత్కరించిన మధుసూదనాచారి

దమ్మపేట, మే 27 : దమ్మపేటకు చెందిన ప్రముఖ వేద పండితుడు విజయ మారుతి శర్మను మాజీ స్పీకర్ మధుసూదనా చారి సత్కరించారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో జ్యోతిష్య కేసరి బిరుదును ప్రధానం చేసి శర్మను సత్కరించారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

చండ్రుగొండ, మే 27 : అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి జాయ్స్ స్మైల్ ఫౌండేషన్ నిర్వహకులు కుంజా రామక్రిష్ణ(జడ్సన్) చేయూతనిచ్చారు. సోమవారం తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్ నగర్ గ్రామానికి చెందిన షేక్ బడేసాబ్ కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో కుంజా క్రిష్ణవేణి, ఫాస్టర్ లాజరస్, పద్దం నాగరాజు, పద్దం మణి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

పాల్వంచ రూరల్, మే 27 : అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని జగన్నాధపురంలో సోమవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాలోతు రాము(52) ఆటో డ్రైవర్‌గా పనిచేసి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. ఏడాదిగా మూత్రపిండాలు, కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ మందులు వాడుతున్నాడు. ప్రతి నెలా మందులకు ఖర్చు అవుతున్నది కానీ రోగం తగ్గడం లేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం తన ఇంటి పక్క వసారాలో చీరెతో ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి పాల్వంచ ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా, డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. కుమారుడు దేవేందర్ ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

రక్తదానం

బూర్గంపహాడ్, మే 27: మండలంలోని మోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన బిల్లా శ్రీను ఇప్పటి వరకు 22 సార్లు రక్తదానం చేసి తన సేవాగుణాన్ని చాటుకున్నారు. బిల్లా శ్రీను భద్రాచలం సబ్‌జైల్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ముసలిమడుగు గ్రామానికి చెందిన వాసం నాగేశ్వరరావు అనారోగ్యంతో ఉండటంతో భద్రాచలం వైద్యులు రక్తం అవసరమని చెప్పడంతో నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు శ్రీనును సంప్రదించారు. దీంతో శ్రీను రెడ్‌క్రాస్ సొసైటీలో రక్తం దానం చేయగా రక్తాన్ని నిర్వాహకులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగేశ్వరరావుకు ఎక్కించారు. శ్రీనును కుటుంబసభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

హర్షవర్ధన్ (ఫైల్)

సారపాక, మే 27: మండలంలోని పినపాక పట్టీనగర్ కిన్నెరసాని బ్రిడ్జి వద్ద ఆదివారం మధ్యాహ్నం కారు-బైకు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు గాయపడిన ఘటన పాఠకులకు విధితమే. బంధువుల ఇంట్లో కర్మల నిమిత్తం పాల్వంచ నుంచి బైక్‌పై చర్ల మండలం దోసినపల్లికి చెందిన కణితి హర్షవర్ధన్‌తో కలిసి మండలంలోని కృష్ణసాగర్‌కు వస్తున్నారు. పినపాక పట్టీనగర్‌లో కిన్నెరసాని బ్రిడ్జి వద్దకు రాగానే భద్రాచలం నుంచి పాల్వంచ వైపు వెళ్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శెట్టిపల్లి నర్సింహారావు(18) అక్కడికక్కడే మృతిచెందగా కణితి హర్షవర్ధన్(14) తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని పోలీసులు కొత్తగూడెం తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఖమ్మంలో వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమించిందని హైదరాబాద్ తీసుకువెళ్లాలని కుటుంబసభ్యులకు సూచించడంతో హైదరాబాద్ తీసుకువెళుతుండగా మార్గమధ్యంలోనే మృతిచెందినట్లు తెలిపారు. హర్షవర్ధన్ మృతదేహాన్ని బూర్గంపహాడ్ సీహెచ్‌సీకి తరలించారు. సోమవారం రెండు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సుమన్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.